జ్వర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్

పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

కృష్ణకాలనీ, జూలై 24 : ఇంటింటా జ్వర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందిని కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. బుధవారం భూపాలపల్లి, గణపురం మండలం చెల్పూరు పీహెచ్‌సీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జ్వర సర్వేపై ప్రతిరోజూ నివేదికలు అందజేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. సిబ్బంది హాజరు , ఓపీ రిజిస్టర్లను పరిశీలించారు. దవాఖానకు ఎలాంటి వ్యాధులతో బాధపడే వారు వస్తున్నారని, అందిస్తున్న సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, ఇంటింటా జ్వర సర్వే ముమ్మరం చేయాలన్నారు. సర్వే వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. విష పురుగుల వ్యాక్సిన్, అత్యవసర మందులు అన్ని దవాఖానల్లో అందుబాటులో ఉండాలని, మహదేవపూర్, మహాముత్తారం, కాటారం, పలిమెల మండలాల్లో ఎన్‌సీడీ సర్వే (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) చేయాలన్నారు. జ్వరాలు ప్రబలే గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. మహదేవపూర్ దవాఖానలో ప్రసూతి సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రసూతి వైద్యాధికారి నియామకానికి చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. కార్పొరేట్ ఆసుపత్రుల సమన్వయంతో జిల్లాలో మెగా ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట డీఎంహెచ్‌వో మధుసూదన్, ఉప వైద్యాధికారి కొమరయ్య, డాక్టర్ చిరంజీవి, ప్రోగ్రాం అధికారులు శ్రీదేవి, ఉమాదేవి పాల్గొన్నారు.

మొక్కలతోనే భవిష్యత్ తరాలకు భరోసా : ఎస్పీ

భూపాలపల్లి రూరల్, జూలై 24 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించగా ఎస్పీ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్ ఇచ్చిన వారమవుతామన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు ముందుడాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్ధేశిత మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నగేశ్, శ్రీకాంత్, రత్నం, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వరదలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డీఎల్‌పీవో

మహదేవపూర్(కాటారం)/ మల్హార్, జూలై 24 : వరదలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎల్‌పీవో వీరభద్రయ్య సూచించారు. బుధవారం కాటారం మండలం గంగారంతో పాటు పలు గ్రామాల్లో పర్యటించి వాగుల ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. గ్రామాల్లో పరిస్థితిని ఎప్పకప్పుడు పర్యవేక్షించి, పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఆదేశించారు. అలాగే మల్హార్ మండలం ఇప్పలపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో డీఎల్‌పీవో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ప్రభుత్వం అంగన్‌వాడీలను బలోపేతం చేస్తున్నదని, 30 నెలలు లోపు ఉన్న చిన్నారులను కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరస్వతి, సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వరం జోన్-1 ఎస్సైల బదిలీ

భూపాలపల్లి రూరల్, జూలై 24 : కాళేశ్వరం జోన్-1లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సైలను బదిలీ చేసినట్లు ఎస్పీ కిరణ్ ఖరే బుధవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు మండలం వీఆర్ ఎస్సై ఆర్ అశోక్‌ను గణపురం మండలం ఎస్‌హెచ్‌వోగా, గణపురం మండలం ఎస్‌హెచ్‌వో సాంబమూర్తిని భూపాలపల్లి సీసీఎస్‌కు, భూపాలపల్లి సీసీఎస్ ఎస్సై కే భాస్కర్‌రావును భూపాలపల్లి వీఆర్‌కు, అసిఫాబాద్ జిల్లా జైనూర్ ఎస్‌హెచ్‌వో ఎస్సై సందీప్‌కుమార్‌ను రేగొండ ఎస్‌హెచ్‌వోగా, ఇక్కడ పనిచేస్తున్న ఎన్ రవికుమార్‌ను భూపాలపల్లి వీఆర్‌కు బదిలీ చేసినట్లు పేర్కొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

మంగపేట: గొందిగూడేనికి ట్రాక్టర్‌పై వైత్తున్న వైద్యులు, సిబ్బంది

మంగపేట/మహదేవపూర్(కాటారం)/ వెంకటాపురం(నూగూరు) , జూలై 24: మంగపేట మండలం చుంచుపల్లి పీహెచ్‌సీ పరిధి గొందిగూడెం గ్రామానికి వైద్యులు, సిబ్బంది ట్రాక్టర్‌పై వెళ్లి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వైద్యులు యమున, రాంబాబు, ఉన్నారు. కాటా రం మండలంలోని ఒడిపిలంచలో డాక్టర్ తిరుపతి రోగులకు పరీక్షించి మందులను పంపిణీ చేశారు. వెంకటాపురం(నూగూరు) మండలంలోని యాకన్నగూడెం, ముకునూరుపాలెం, దానవాయిపేటలో ఎదిర వైద్యాధికారిణి భవ్యశ్రీ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు.

అంగన్‌వాడీ సెంటర్ల పరిశీలన..

ములుగురూరల్, జూలై 24: మండలంలోని జంగాలపల్లితో పాటు పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ సెంటర్లను కలెక్టర్ టీఎస్ దివాకర బుధవారం పరిశీలించారు. సెంటర్లలో విద్యార్థుల సౌకర్యార్థం చేపట్టిన పెయింటింగ్ పనులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఆయన వెంట డీడబ్ల్యూవో స్వర్ణలత లెనినా, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
JANGAON
9182777565
MAHABUBABAD
9182777557

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కృష్ణకాలనీ, జూలై 24 : ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ డ్రైవింగ్ చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఎండీ సంధాని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో మేనేజర్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన రోడ్డు ప్రమాద రహిత వారోత్సవాలు నిర్వహించగా డీటీవో హాజరై ప్రారంభించారు. డ్రైవర్లు మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయొద్దని సూచించారు. కండక్టర్లు సైతం ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు.

మొక్కలను సంరక్షించాలి

మహదేవపూర్ (కాళేశ్వరం, కాటారం), జూలై 24 : ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం కాటారం, మహదేవపూర్, కాళేశ్వరం పోలీస్‌స్టేషన్ల ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలే కీలకమన్నారు. సీఐ నాగార్జునరావు, ఎస్సైలు పవన్ కుమార్, అభినవ్, చక్రపాణి, పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

ములుగురూరల్, జూలై 24 : ప్రయాణికుల కోసం నేడు డయల్ యువర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ జోత్స్నా బుధవారం తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ప్రయాణికులు తమ సమస్యలను 9959226048కు కాల్ చేసి తెలియజేయాలని సూచించారు.

ములుగు రూరల్ : పారిశుధ్య కార్మికులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు జంపన్న


గణపురం : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోవిందరావుపేట: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్ : మాట్లాడుతున్న టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య

ఘనంగా కేటీఆర్ జన్మదినం

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో వేడుకలు
- కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ శ్రేణులు
- హాజరైన ప్రజా ప్రతినిధులు, నేతలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూలై 24 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు, నేతలు, ప్రజా ప్రతినిధులు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. భూపాలపల్లి పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు, జంగేడు పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్ యాదవ్ భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు ఎడ్ల మౌనికా శ్రీనివాస్, మంగళపల్లి తిరుపతి, బద్ధి సమ్మయ్య, ముంజంపల్లి మురళీధర్, దార పూలమ్మ, భక్తాంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గడ్డం కుమార్‌రెడ్డి, కో ఆప్షన్ మెంబర్లు దొంగల ఐలయ్య, భేతోజు వజ్రమని, బీబీ చారి, మహిళా నాయకులు తిరుపతమ్మ, భాగ్యలక్ష్మి, పుష్ప, శారద పాల్గొన్నారు. ములుగు జిల్లా కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా దవాఖానలో బీఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న పారిశుధ్య కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండల కో ఆర్డినేటర్ పాలెపు శ్రీనివాస్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, పట్టణాధ్యక్షుడు చెన్న విజయ్, నాయకులు పోరిక విజయ్‌రామ్‌నాయక్, సానికొమ్ము రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు. గణపురం మండలకేంద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, సీనియర్ నాయకుడు బైరగాని కుమారస్వామిగౌడ్, మహిళా అధ్యక్షురాలు మేకల రజిత, నాయకులు పేరాల దేవేందర్‌రావు పాల్గొన్నారు. మహదేవపూర్, కాటారం మండలాల్లో బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు ఆదేశాల మేరకు కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మండల మహిళా అధ్యక్షురాలు స్వప్న, ఉపాధ్యక్షుడు తారాచందు, యూత్ అధ్యక్షుడు అలీం ఖాన్, టౌన్ అధ్యక్షుడు రాజశేఖర్, మహిళా మాజీ మండల అధ్యక్షురాలు అరుణ, కాటారం బీఆర్ఎస్ ఇన్‌చార్జి జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ పాల్గొన్నారు. తాడ్వాయి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో మండలాధ్యక్షుడు దండుగుల మల్లయ్య, నాయకులు జాజ చంద్రం, రఫిక్, శేషగిరి, మోహన్‌రావు, వసంతరావు, గౌరమ్మ, ఇంద్రారెడ్డి, రాజు, ప్రేమ్, రాము పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలకేంద్రంలో పార్టీ మండల కో ఆర్డినేటర్ లకావత్ నర్సింహానాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. నాయకులు అల్లనేని హన్మంతరావు, అలూరి శ్రీనివాస్‌రావు, అకినేపల్లి రమేశ్, బాబర్, హేమాద్రి, చందూలాల్, సురేశ్, సంజీవ పాల్గొన్నారు. టేకుమట్ల మండల కేంద్రం, బూర్నపల్లిలో తెలంగాణ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణగౌడ్, బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఉపాధ్యక్షుడు బొడ్డు సదానందం, మాజీ వైస్ ఎంపీపీ ఐలయ్య పాల్గొన్నారు. మల్హార్ మండలం తాడిచర్లలో మండల యూత్ అధ్యక్షుడు జాగిరి హరీశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మధు, బూడిద సతీశ్, నిఖిల్, శ్రీధర్, రాకేశ్, కామ బాపు, దేవరనేని రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు. ఏటూరునాగారం మండలకేంద్రంలో పార్టీ మండలాధ్యక్షుడు గడదాసు సునీల్‌కుమార్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ ఖాజా పాషా, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రామనర్సయ్య, మాజీ ఎంపీపీ అంతటి విజయనాగరాజు, మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, పీఏసీఎస్ డైరెక్టర్ మాదరి రామన్న, కిరణ్, కుమ్మరి చంద్రబాబు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రమేశ్, మాదరి రాంబాబు పాల్గొన్నారు. భూపాలపల్లి టీబీజీకేఎస్ కార్యాలయంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య, నాయకులు మల్లారెడ్డి, సురేశ్, కుమార్, సంపత్‌కుమార్, రవికుమార్, రమేశ్, రాజేందర్ పాల్గొన్నారు. చిట్యాల మండలకేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ కేక్ కట్ చేశారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు టౌటం నవీన్, టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణులతో కేక్‌కట్ చేస్తున్న భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు జనార్దన్, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి, పీఏసీఎస్ చైర్మన్ సంపత్‌కుమార్ యాదవ్

'మహిళా శక్తి'తో ఆర్థికాభివృద్ధి సాధించాలి

- నాణ్యత పాటిస్తే వ్యాపారం వృద్ధి చెందుతుంది
- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి రూరల్, జూలై 24 : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా శక్తి క్యాంటీన్లను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా శక్తి కార్యక్రమంపై మండల, జిల్లా మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలతో సమావేశం నిర్వహించగా కలెక్టర్ హాజరయ్యారు. యూనిట్ల ఎంపికపై మహిళా సమాఖ్య సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఒక జిల్లా సమాఖ్య, 364 గ్రామ సమాఖ్యలు, 8,050 మహిళా స్వయం సహాయక సంఘాలు ఉండగా 84,645 మంది సభ్యులు, వీటిలో 66 దివ్యాంగుల సంఘాలున్నాయని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.255.82 కోట్ల బ్యాంకు లింకేజీ లక్ష్యమని, ఇప్పటి వరకు రూ. 61.06 కోట్ల లక్ష్యం సాధించామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధిని మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లాలో 13 యూనిట్ల ఏర్పాటుకు 4,561 మందిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకంలో జిల్లాలో మైక్రో ఎంటర్‌ప్రైజెస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, డెయిరీల ఏర్పాటు, మీ సేవా కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కస్టం హైయరింగ్ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ తదితర 13 రకాల జీవనోపాధి కల్పించనున్నట్లు వివరించారు. మహిళా సంఘాలు ద్వారా జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులకు ఏకరూప దుస్తులు కుట్టించామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు అప్పగించినట్లు కలెక్టర్ తెలిపారు. యూనిఫామ్స్ కుట్టే పనులు పూర్తయ్యాయని, అనంతరం మాల్స్, ఏజెన్సీల నుంచి దుస్తుల ఆర్డర్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని డీఆర్డీవోకు సూచించారు. కాళేశ్వరం, కొడవటంచ దేవాలయాలు, పాండవుల గుట్ట వంటి పర్యాటక ప్రాంతాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆహార పదార్థాల తయారీలో నాణ్యత పాటించాలని, ఇష్టపడి పనిచేస్తే ప్రతి పని విజయవంతం అవుతుందన్నారు. ఆసక్తి ఉన్న లబ్ధిదారులను ఆగస్టు 1 వరకు ఎంపిక చేయాలని, జిల్లా కేంద్రంలో విజయ పాల సేకరణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తృణ ధాన్యాల తయారీని ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని డీఆర్డీవోను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగాఇంటింటా ఇన్నోవేషన్ నూతన ఆవిష్కరణల పోస్టర్‌ను కలెక్టర్ ప్రారంభించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పనితీరు, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. మీ ఆవిష్కరణ వివరాలు 91006 78543 నంబర్ కు వాట్సప్ చేయాలని, ఇతర వివరాలకు జిల్లా ఇన్నోవేషన్ సెల్ ఇన్‌చార్జి జాడి నరేందర్ 9440411878 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీవో నరేశ్, అదనపు డీఆర్డీవో గోవిందరావు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బండారు మంజుల, కార్యదర్శి స్వరూప, మండల గ్రామ సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

కేసీఆర్, కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

కేసీఆర్‌తో గండ్ర వెంకటరమణారెడ్డి కుటుంబ సభ్యులు

కృష్ణకాలనీ, జూలై 24 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ను బుధవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పార్టీ భూపాల పల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి జీఎంఆర్ ట్రస్టు జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మహదేవపూర్ వాసికి రాష్ట్ర స్థాయి అవార్డు

అవార్డు తీసుకుంటున్న అశోక్

మహదేవపూర్, జూలై 24 : మండలానికి చెందిన జాగరి అశోక్ సీఎస్సీ ఈ గవర్నెన్స్ ద్వారా ఉత్తమ సేవలం దించిందుకు రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్నాడు. మినిస్ట్రీ ఆఫ్ ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇండియా ద్వారా గ్రామీణ స్థాయిలో వీఎల్‌ఈ (వీలేజ్ లెవల్ ఎంటర్‌ప్రెన్యూర్) ఆన్లైన్ ద్వారా పీఎం కిసాన్, పీఎం విశ్వకర్మ, ఈ శ్రమ్, టెలిలా, ఆధార్ అప్డేట్, పాన్ కార్డు, బ్యాకింగ్ వంటి సేవల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. రాష్ట్ర స్థాయిలో ఎనిమిది మందిని అవార్డుకు ఎంపిక చేయగా అశోక్‌కు చోటు దక్కింది. బుధవారం హైదరాబాద్‌లోని సెస్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో సెర్ప్ డైరెక్టర్ నర్సింహారెడ్డి అవార్డు అందజేశారు.

పరిహారం చెల్లించాలని ఆందోళన

బియ్యం వ్యాపారి షాపు ఎదుట మృతుల కుటుంబాల బైఠాయింపు

ధర్నా చేస్తున్న మృతుల కుటుంబ సభ్యులు

కృష్ణకాలనీ, జూలై 24 : ఇద్దరు యువకుల మృతికి కారణమై, ఒప్పందం ప్రకారం నష్టపరిహారం చెల్లించడంలేదంటూ బాధిత కుటుంబ సభ్యులు బియ్యం వ్యాపారి షాపు ఎదుట ధర్నాకు దిగారు. ఈ ఘటన భూపాలపల్లి పట్టణంలో బుధవారం జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. గతనెల 9న భూపాలపల్లి మండలం కమలాపూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గళ్ల నరేశ్, రేగళ్ల ప్రమోద్ మృతిచెందిన విషయం తెలిసిందే.. ప్రమాదానికి కారణమైన ఇన్నోవా యజమాని బాధిత కుటుంబాలకు రూ.8 లక్షలు చెల్లిస్తామని అంగీకరించాడు. అందులో రూ.3 లక్షలు చెల్లించగా మిగతా డబ్బులు ఇవ్వడంలో కాలయాపన చేస్తున్నాడు. దీంతో చేసేది ఏమీలేక బియ్యం వ్యాపారి మహేశ్‌రెడ్డి దుకాణం ఎదుట బుధవారం ధర్నాకు దిగినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకోగా, వారిముందే మృతుడు రేగళ్ల నరేశ్ భార్య తన వెంట తెచ్చుకున్న గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా ఎస్సై సుధాకర్ డబ్బా లాక్కొని వారించారు. దీంతో ఆందోళన కారులు, పోలీసుల మధ్య కొంతసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

అధికార పార్టీ నాయకుల దౌర్జన్యం

మృతుల కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తుండగా అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు చెదరగొట్టే ప్రయత్నం చేశారు. వెంటనే అప్రమత్తమై మృతుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తమకు న్యాయం చేస్తానని చెప్పి, ఇప్పటి వరకు రాలేదని, ఆయన వచ్చేవరకూ కదిలేదిలేదని భీష్మించారు. అక్కడే ఉన్న కొంత మంది కాంగ్రెస్ నాయకులు ఇంకోసారి ఎమ్మెల్యే ఇక్కడకు రావాలని అంటే 100 మంది పోలీసులను పిలిపించి తరిమికొడతామని బెదిరించే ప్రయత్నం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన బాధితులు వారితో పెద్ద ఎత్తున గొడవకు దిగి అక్కడి నుంచి తరిమికొట్టారు. తమకు న్యాయం చేసేవరకూ వెళ్లేదిలేదని తేల్చి చెప్పారు. సమస్య పరిష్కారం కోసం స్థానిక పోలీస్ అధికారులు ఇరువర్గాలను స్టేషన్‌కు పిలిపించి డబ్బులు ఇప్పించడంతో ఆందోళన విరమించారు.

బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

కృష్ణకాలనీ, జూలై 24 : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ భూపాలపల్లి పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్‌కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బుధవారం జిల్లాకేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీ రహదారిపై ఆ పార్టీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్రానికి అనేక హామీలు ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఆ పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఒక్క రూపాయి తీసుకురాలేకపోయారని మండిపడ్డారు. ఆర్థిక శాఖ మంత్రి తన ప్రసంగంలో తెలంగాణ అనే పదాన్ని ఉచ్చరించకపోడం బాధాకరమన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు క్యాతరాజు సతీశ్, నూకల చంద్రమౌళి, వేముల శ్రీకాంత్, ఆరబోయిన వెంకటేశ్, పీక రవికాంత్, పొనగ